


నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**ఆదిలాబాద్**

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం 28 మే 2025 పేజీలు 06


# లక్షెట్టిపేట సివిల్ జడ్జిని

## సన్మానించిన ఎఫ్ఆర్వో శ్రీనివాస్

జన్నారం, మే 27, సూర్య మేజర్ న్యూస్ : లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయికుమార్ ను మంగళవారం లక్షెట్టిపేట కోర్టు చాంబర్లో ఇందన్ పల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కవ్వాల్ టైగర్ జోన్ కు సంబంధించిన వివరాలను జడ్జి సాయికుమార్ ఎఫ్ఆర్వో శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు. అటవీ సంపదను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అడవిపై గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని జడ్జి సాయికుమార్ పేర్కొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ (సీతక్క)**




నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ : ఇండ్లు లేని నిరుపేదలందరికీ సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క స్పష్టం చేశారు. మంగళవారం ముధోల్ మండలం బ్రాహ్మణగావ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రి సీతక్కకు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, భవనంలోని గదులను పరిశీలించారు. ( మిగితా...2లో )

# భూసమస్యల పరిష్కారంలో

## సర్వేయర్లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ : భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని లైసెన్స్ సర్వేయర్లు పూర్తిగా తెలుసుకొని ఉండాలని, సమస్యల పరిష్కారంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల శ్రీయశోదయ పాఠశాలలో ఏర్పాటు చేసిన లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా సర్వే, భూరికార్డుల ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములకు సంబంధించి వివిధ రకాల సర్వే నిర్వహించవలసి (మిగితా..2లో)

### భూముల కొలతల సర్వేలో

# సర్వేయర్ల పాత్ర కీలకం

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఆదిలాబాద్, మే 27, సూర్య మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో మంగళవారం లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,ఎ డి సర్వేలాండ్ రాజేందర్తో కలిసి సర్వేయర్లకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి జులై 26 వరకు సుమారు 50 రోజుల పాటు లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. భూమి యొక్క సరిహద్దులను గుర్తించడం సర్వేయర్ల పాత్ర కీలకమని భూములకు సంబంధించి శిక్షణలో అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి. గ్రామాలు మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయం లో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లదే ముఖ్యపాత్ర కనుక సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ ఇచ్చే నిర్వాహకులు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని, శిక్షణకు హాజరైన సర్వేయర్లు ప్రతీ అంశం పై సందేహాలను నివృత్తి చేసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఉట్నూర్ రామేశ్వర్, సర్వేయర్ గోవింద్ రావ్, నిషార్ అహ్మద్, ఫ్యాకల్టీ తల్మీనోద్దీన్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.





### అధికార యంత్రాంగం ప్రజా సంక్షేమం కోసం

# చిత్తశుద్ధితో పని చేయాలి

**- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**



ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,మే 27, సూర్య మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమం కోసం అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేయాలని, అన్ని జిల్లాల కలెక్టర్లు తమ జిల్లా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి పనుల పురోగతిపై పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రజా ఆరోగ్య, వైద్య విద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులతో వరిధాన్యం కొనుగోలు, వ్యవసాయం, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2లో

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్,27మే,సూర్య మేజర్ న్యూస్ : భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం రానున్న నాలుగు రోజులు ఉత్తర తెలంగాణా జిల్లాలలో ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు నదులు, వాగులు, వంకల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ తీగలు తెగినట్లయితే లేదా ఇతర ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినపుడు వెంటనే సంబంధిత విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అత్యవసర అవసరాల కోసం జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 63056 46600 ను సంప్రదించాలని, రైతులు తమ పంటలను సురక్షితంగా ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు అధికంగా కురిసే ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, పంచాయతీ, వ్యవసాయ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

సూర్య www.suryaa.com
బుధవారం 28 మే 2025

# ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం

## - రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ (సీతక్క)

**మొదటి పేజీ తరువాయి...**

ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యగా ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును ప్రారంభించారు. అనంతరం దౌనెల్లి నుండి మహారాష్ట్ర సరిహద్దు వరకు, తానూర్ బిటి రోడ్డు, ఇతర అభివృద్ధి పనులకుగాను శిలాఫలకాలు ఆవిష్కరించారు.అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, దాదాపు రూ.20 కోట్ల



విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగడం సంతోషకరమన్నారు. ఇందులో భాగంగా రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, రూ.1.90 కోట్లతో కుంటాల-దౌనెల్లి బీటీ రోడ్, రూ.5.90 కోట్లతో తానూర్-హుండా బీటీ రోడ్ రినివల్, రూ.10 కోట్లతో ముధోల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. బ్రాహ్మణగావ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొదటి విడతలో ఇండ్లు లేని నిరుపేదులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని, తదుపరి దశలవారీగా అందరికీ ఇండ్లు కల్పిస్తామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని, ఎవరికైనా అనర్హులకు ఇండ్లు మంజూరైనట్టు అనుమానం ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చున్నారు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో రూ.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని



తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించబడ్డాయని, అర్హులైన నిరుపేదలందరికీ విడతలవారీగా ఇండ్లు అందజేస్తామన్నారు.అనంతరం పలువురు ఇందిరమ్మ ఇండ్ల మహిళా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, శాసనసభ్యులు రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారంలో సర్వేయర్లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

ఉంటుందని, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే, ఎఫ్ లైన్ సర్వే వంటి వివిధ సందర్భాలు ఉంటాయని తెలిపారు. సర్వే ప్రక్రియలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని, గ్రామాలు, మండలాల అంతర్గత



సరిహద్దుల నిర్ణయంలో, సరిహద్దు వివాదాల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ నేపథ్యంలో సర్వేయర్లకు అందించే శిక్షణ ఎంతో ముఖ్యమని, శిక్షణలో ప్రతి అంశాన్ని ఏకాగ్రతతో నేర్చుకోవాలని, చట్టంను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో శిక్షణ కార్యక్రమానికి 162 మంది హాజరు కావలసి ఉండగా 153 మంది హాజరయ్యారని తెలిపారు. ఆధునిక సాంకేతికను వినియోగించుకొని సర్వేలో చిత్తశుద్ధితో పని చేయాలని, సర్వే ప్రక్రియలో ప్రతి చర్యను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికార యంత్రాంగం ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేయాలి

## - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు అధికారుల సమన్వయంతో జిల్లాలోని ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వ్యక్తి లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. వరిధాన్యం సేకరణ గతంతో పోల్చితే ఈసారి అధికంగా జరిగిందని, ఇప్పటి వరకు 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం సేకరించి 12 వేల 184 కోట్ల రూపాయలు 10.55 లక్షల మంది రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, కొనుగోలు చేసిన 48 గంటలలో సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేశామని తెలిపారు. ధాన్యం నిల్వల కొరకు అవసరమైతే గోదాములను అద్దెకు తీసుకోవాలని తెలిపారు. ఈసారి రుతుపవనాలు 15 రోజుల ముందుగా రావడంతో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై తక్షణమే స్పందించి ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని సూచించారు. రుతుపవనాల ముందస్తు రాకతో తదనుగుణంగా విత్తనాలు, ఎరువులు సమకూర్చడం, పంట సాగు అంశాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. నకిలీ విత్తనాల విక్రయం, తరలింపుపై కఠిన చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాల వినియోగం వలన కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాల వారిగా ప్రత్యేక అధికారులను నియమమించి పర్యవేక్షించాలని, వివరాలను సంబంధిత ఇన్చార్జ్ మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయానికి అందించాలని తెలిపారు. భూభారతి నూతన ఆర్. ఓ. ఆర్.చట్టం-2025లో భాగంగా ముందుగా రాష్ట్రంలోని 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడం జరిగిందని, మిగిలిన జిల్లాలలో జిల్లాకు ఒక మండలం చొప్పున ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి 20వతేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని,అధికారులు,సిబ్బంది కార్యచరణ రూపొందించుకొని తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా పర్యవేక్షించాలని, అధికారులు, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ధరలను నియంత్రించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచిత ఇసుక అందించడం జరుగుతుందని తెలిపారు.ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటుకు ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ యువ వికాసం పథకాల లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని, నిర్మాణ పనుల పురోగతి సంబంధిత ఫొటోలను పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. ఈ నెల 29, 30 తేదీలలో ఆయా జిల్లాల ఇన్చార్జ్ మంత్రులు వారి జిల్లాలో పర్యటించి పనుల పురోగతి పరిశీలించాలని, జూన్ 1వ తేదీ నాటికి పూర్తి నివేదిక అందించాలని,జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్నిఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేసి అందించాలని తెలిపారు. ప్రస్తుతం కొవిడ్ వైరస్ వ్యాపిస్తున్న దృష్ట్యా వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు వైరస్ నియంత్రించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్



అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వరిధాన్యం కొనుగోలు, వ్యవసాయం, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు పథకాల లక్ష్యాలను సమన్వయంతో పూర్తి స్థాయిలో సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు,గృహ నిర్మాణశాఖ పి.డి. వేణుగోపాల్,అధికారులుతదితరులు పాల్గొన్నారు.

---

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుందని, ఆ దిశగా అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని అన్నారు. వరిధాన్యం సేకరణ గతంతో పోల్చితే ఈ సంవత్సరం అధికంగా జరిగిందని, ఇప్పటి వరకు 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం సేకరించి 12 వేల 184 కోట్ల రూపాయలు 10.55 లక్షల మంది రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ఇంత వరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తి చేయడం జరిగిందని, కొనుగోలు చేసిన 48 గంటలలో సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం నిల్వల కొరకు అవసరమైతే స్థానికంగా ఉండే గోదాములను అద్దెకు తీసుకోవాలని, రైతులను ఇబ్బందులకు గురి చేసే రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం సంబంధించిన ఋతుపవనాలు ఈ సంవత్సరం 15 రోజుల ముందుగా రావడంతో ధాన్యం సేకరణ ప్రక్రియలో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వాతావరణ పరిస్థితులలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, దినపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలపై తక్షణమే స్పందించి ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలపై ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలని, తప్పుడు / అవాస్తవ ప్రచారం చేసే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈసారి ఋతుపవనాలు ముందుగానే రాష్ట్రానికి చేరడంతో తదనుగుణంగా నాట్లు, విత్తనాలు, ఎరువులు, పంట సాగు అంశాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. నకిలీ / నిషేధిత విత్తనాల విక్రయం, తరలింపుపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారిపై పి.డి. యాక్టు నమోదు చేయాలని, నకిలీ / నిషేధిత విత్తనాల వినియోగం వలన కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, జిల్లాల వారిగా ప్రత్యేక అధికారిని నియమమించి పర్యవేక్షించాలని, వివరాలను సంబంధిత ఇన్చార్జ్ మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయానికి అందించాలని తెలిపారు. భూసమస్యల పరిష్కారం కొరకు చేపట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం-2025లో భాగంగా ముందుగా రాష్ట్రంలోని 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడం జరిగిందని, మిగిలిన జిల్లాలలో జిల్లాకు ఒక మండలం చొప్పున ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు 3వ విడత రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని, తదనుగుణంగా అధికారులు, సిబ్బంది కార్యచరణ రూపొందించుకొని తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా పర్యవేక్షించాలని, అధికారులు, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ధరలను నియంత్రించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిబంధనలకు అనుగుణంగా ఉచిత ఇసుక అందించడం జరుగుతుందని, అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని తెలిపారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటుకు రాజీవ్ యువ వికాసం, ఇందిరా మహిళా శక్తి పథకాల లబ్ధిదారులకు అవకాశం కల్పించి ప్రోత్సహించాలని, ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ఇంటి నిర్మాణం చేపట్టాలని, నిర్మాణ పనుల పురోగతి సంబంధిత ఫొటోలను పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. ఈ నెల 29, 30 తేదీలలో ఆయా జిల్లాల ఇన్చార్జ్ మంత్రులు వారి జిల్లాలో పర్యటించి పనుల పురోగతి పరిశీలించాలని, జూన్ 1వ తేదీ నాటికి పూర్తి నివేదిక అందించాలని, జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేసి అందించాలని తెలిపారు. ప్రస్తుతం కొవిడ్ వైరస్ వ్యాపిస్తున్న దృష్ట్యా వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు వైరస్ నియంత్రించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వరిధాన్యం కొనుగోలు, వ్యవసాయం, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు పథకాల లక్ష్యాలను సమన్వయంతో




పూర్తి స్థాయిలో సాధించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్సబావత్మోతిలాల్,జిల్లా పౌరసరఫరాలఅధికారిబ్రహ్మారావు,జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి కిషన్, పౌరసరఫరాల శాఖ జిల్లామేనేజర్ శ్రీకళ,సంబంధితఅధికారులుతదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎస్.యు ఆధ్వర్యంలో
# బెల్లంపల్లి ఆర్డీవో కు వినతి పత్రం అందజేత
### - ఎస్సీ విద్యార్థుల ఫీజు చెల్లింపు సంబంధించిన జీవో నం 6ను రద్దు చేయాలి

**బెల్లంపల్లి, మే 27, సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 22న జీవో నం 6ను విడుదల చేసింది. ఇందులో ఎస్సీ విద్యార్థులు స్కాలర్షిప్ మంజూరు కావడానికి ముందే ట్యూషన్ ఫీజును పూర్తిగా చెల్లించవలసిందిగా పేర్కొంది. ఈ నిర్ణయం వల్ల క్యాంపస్ లోని చాలామంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మీరంతా పేద కుటుంబాల నుంచి వచ్చినవాళ్లు ఉన్నారని, ఈ జీవోకు ముందు ట్యూషన్ రీజన ప్రభుత్వం నేరుగా స్కాలర్షిప్ రూపంలో చెల్లించేదని, కానీ ఇప్పుడు ముందుగా వేల రూపాయల్లో ఫీజులు చెల్లించాలి, తదుపరి స్కాలర్షిప్ మంజూరు అవుతుంది. ప్రస్తుతం ఈ క్యాంపస్ లలో దాదాపు వందల మంది ఎస్సీ విద్యార్థులు ఉన్నారని, అందరు కూడా ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నారని, వీరిలో చాలామంది సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో ఉన్నారని, వారిపై దాదాపుగా వేల రూపాయల్లో భారం పడుతుందని, ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి జీవో నం 6ను రద్దు చేయాలని మాదిగ స్టూడెంట్స్ యూనియన్ విజ్ఞప్తి చేస్తుందని, అలాగే మునుపటి విధానాన్ని పునరుద్ధరించాలని, తద్వారా ఎస్సీ వద్యార్థులకు పై ఉన్నత చదువులకు అవకాశం కల్పించాలని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని మాదిగ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలువల అనిల్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు.

## గోవధ కేంద్రాలను మూసివేయాలని ఎమ్మార్వో కు వినతి

**జన్నారం, మే 27, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలంలో ఎలాంటి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న గోవధ కేంద్రాలను



పూర్తిస్థాయిలో మూసివేయాలని కోరుతూ మంగళవారం హిందూ వాహిని సంస్థ సభ్యులు ఎమ్మార్వో రాజ మనోహార్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని పునకల్, గాంధీనగర్, రాంనగర్ కాలనీ, జన్నారం ఎన్టీఆర్ నగర్, మసీదు పరిసరాల్లో, జన్నారం ప్రభుత్వ దవాఖాన దగ్గరలో ఉన్న కవ్వాల్ లాంటి తదితర గ్రామాల్లో గోవధ కేంద్రాలను తక్షణమే మూసివేసి హిందువుల మనోభావాలను కాపాడాలని వినతిపత్రంలో పేర్కొనడం జరిగిందని హిందూ వాహిని సంస్థ సభ్యులు తెలిపారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో హిందూ వాహిని సంస్థ సభ్యులు శ్రీరాముల గంగాధర్, దండవేణి శ్రీధర్, వెంబడి సత్యం, ఒడిపల్లి రాజేష్, గుర్రాల మురళి, కస్తూరి నగేష్ తదితరులు ఉన్నారు.

## మూడు నెలల రేషన్ అందించాలి.ఎమ్మార్వో

**వాంకిడి మే 27సూర్య మేజర్ న్యూస్ :** వర్షాకాలం నేపథ్యంలో మూడు నెలలకు సంబంధించిన రేషన్ సరుకులను ఒకే సారి పంపిణీ చేయాలని తమశీల్దార్ రియాజ్ అలీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1 నుంచి 30 వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉంచాలని అన్నారు. ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలిసేల గ్రామాల్లో దప్పు చాటింపు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రావణ్ కుమార్, ఆర్ ఐ మాజిత్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



## అటవీ అధికారులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
### - రైతుల కోసం న్యాయవాది ఏమాజి పోరాటం

**వేమనపల్లి,27మే,సూర్య మేజర్ న్యూస్**
దళిత, గిరిజన రైతులను వారి భూముల్లో సాగు చేయనీయకుండా అడ్డుకుంటున్న అటవీశాఖ అధికారుల పై వేమనపల్లి మండలం చామనపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత రైతులు నీల్వాయి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అటవీశాఖ అధికారుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. సోమవారం రాత్రి నీలవాయి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ పటేల్‌కు పిర్యాదు చేశారు. అటవీశాఖ అధికారుల పై చర్య తీసుకోవాలని కోరారు. దళిత రైతుల పక్షాన న్యాయవాది, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి పోరాటం చేస్తున్నారు. జిల్లా అధికారులు చర్య తీసుకోకుంటే రైతుల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. గతంలో భీమినీ మండలం కేస్లాపూర్, కన్నెపల్లి మండలం కొత్తపల్లి, నెన్నెల మండలం ఖర్జీ, జంగాలపేట, వేమనపల్లి మండలం బమ్మెన, బద్దంపల్లి, చామనపల్లి, నాగారం, సూరారం గ్రామాల రైతుల పక్షాన పోరాటం చేసి వారికి అండగా నిలిచారు. కేస్లాపూర్లో 200 ఎకరాల భూమిని రైతులకు ఇప్పించారు.బెల్లంపల్లి నుండి మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం వరకు



పాదయాత్ర చేశారు. ప్రస్తుతం చామనపల్లి రైతుల కోసం పోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వారిలో రైతులు, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు మున్నరాజ సిసోడియా,బిజెపి జిల్లా నాయకులు ఎల్లయ్య, బానయ్య, లింగయ్య,పర్వతాలు,మధుకర్,సతీష్, కృష్ణ రాజయ్య,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల దండోరా
# నెన్నల్ మండల నూతన కమిటీ ఎన్నిక

**బెల్లంపల్లి,(నెన్నల) మే 27, సూర్య మేజర్ న్యూస్:**




మాదిగ హక్కుల దండోరా బలోపేతంలో భాగంగా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నల్ మండల నూతన కమిటిని నియోజకవర్గ అధ్యక్షుడు కల్లెపల్లి నవీన్ ఆధ్వర్యములో మండల ఇంచార్జ్ ఇదిగిరాల ప్రసాద్ మరియు చేరికల ఇంచార్జ్ గోగర్ల శేఖర్ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజ కుమార్ పాల్గొని మాట్లాడుతూ మాదిగ హక్కుల దండోరా సంఘము బలోపేతానికి మరియు మనకు రావాలిసిన హక్కుల కోసం మనం పోరాటం చేయవలిసి అవస్యతఉందని మాట్లాడడం జరిగింది. నెన్నల్ మండలంలోని మాదిగ సోదరులను కండువా కప్పి సంఘములో కి ఆహ్వానించి కమిటీ వేయడం జరిగింది.నెన్నల్ మండల కమిటీ లింగంపల్లి రాజం మండల అధ్యక్షులు, నృదిపేట ప్రవీణ్ ప్రధాన కార్యదర్శి, నేతకారి గణేష్ ఉపాధ్యక్షుడు, తోటపల్లి నగేష్ మండల అధికార ప్రతినిధి, లింగంపెల్లి శ్రీను కార్యదర్శి, లింగంపల్లి విష్ణు కార్యదర్శి,తోటపెల్లి బన్నీ, కార్యవర్గ సభ్యులుగా లింగంపెల్లి నరేష్, నేతకారి కుమార్, శనిగారపు రవి, శనిగారపు ప్రశాంత్, నేతకారి శంకర్, నండిపేట నవీన్, లింగంపెల్లి మహేష్, లింగంపెల్లి శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## వర్ష కాలాన్ని దృష్టిలో పెట్టుకొని
# గ్రామాల్లో డ్రై డే నిర్వహణ.

**వాంకిడి మే 27,సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని గణేష్పూర్, సోనాపూర్ గ్రామాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా మురికి కాలువలు. నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను గ్రామ పంచాయతీ కార్మికుల సహకారంతో శుభ్రం చేయించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వ్యక్తి గత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తిని పెరిగే అవకాశాలు ఉన్నందున నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వైద్య శిబిరం నిర్వహించి 43 మందికి పరీక్షలు చేశారు. జ్వర లక్షణాలు ఉన్న నలుగురి నుంచి రక్త నమూనాలు సేకరించారు. పలువురికి మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పెందుర్ రవిదాస్, పంచాయతీ కార్యదర్శి విద్యశ్రీ. హెల్త్ అసిస్టెంట్ భగవాన్ దాస్, సునంద. ఆశలు పాల్గొన్నారు.



## జిల్లాలో 23 వేల 348 మంది రైతుల ఖాతాలలో 238 కోట్ల రూపాయల జమ
### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**మంచిర్యాల,27మే,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 320 కేంద్రాలు ద్వారా 23 వేల 348 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 62 వేల 870 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 238 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 140 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యుజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 6 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమేటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ. ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

## కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో నెహ్రూ వర్ధంతి

**వాంకిడి మే 27,సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. అనంతరం యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్ మాట్లాడుతూ స్వతంత్ర్య భారత తొలి ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు మరవలేనివని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, రచయితగా, పండితుడిగా గొప్ప ప్రాచుర్యం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు ఉప్రె సురేందర్, యుగాంత్, దుర్గం దీపక్, రాషద్, సునీల్, విజయ్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.



# పోష్ యాక్ట్ పై

## ఉపాధ్యాయులకు అవగాహన

**మంచిర్యాల టౌన్,మే27,సూర్య మేజర్ న్యూస్:**

ప్రైవేన్షన్ అఫ్ సెక్సువల్ హరస్మెంట్ అఫ్ ఉమెన ఎట్ వర్క్ ప్లేస్ యాక్ట్ 2013 పై మంచిర్యాల జిల్లా షి టీం ఇంచార్జ్ ఉమెన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఆడవారు తాము విధులు నిర్వహించే చోట తమకు ఏ లాంటి అసభ్య కరమైన సమస్య లు ఉన్న షి టీం ని సంప్రదించాలని కోరారు. షీ టీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి వివరించారు.మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల,బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి,ఈవ్ టిజింగ్ పైన అవగాహనా కలిపించారు. టీ- సేఫ్, అప్లికేషన్ పోష్ యాక్ట్ ( ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్ ఆఫ్ ఉమెన్ ఎట్ వర్క్ప్లేస్) యొక్క ప్రాముఖ్యత వివరించారు.భాధితుల వివరాలు గొప్యంగా ఉంచుతామన్నారు. సోషల్ మీడియా యొక్క పరిణామాల గురించి వివరించారు. సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930,డయల్ 100 ప్రాముఖ్యత వివరించారు. సమాజ రుగ్మతలు,సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి వివరించారు. సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కలిపించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. మహిళలు,బాల బాలికలు,విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో షి టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని కోరారు.ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ నెంబర్కు తెలపాలని, షీ టీమ్ పోలీసులు ద్వారా విద్యాసంస్థల వద్ద,రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిత్యం తిరుగుతూ నిఘా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్ ఐ ఉషారాణి,కానిస్టేబుల్స్ శ్రవణ్, జ్యోతి,శ్రీలత, ట్రైనింగ్ కో ఆర్డినేటర్ స్వర్ణలత,క్వాలిటీ కో ఆర్డినటర్ మూర్తి,టీచర్స్ పాల్గొన్నారు.




## మంచిర్యాలలో వందే భారత్ రైలుకు హాల్టింగ్ ఇవ్వాలి

### - బీజేపీ నాయకులు

**మంచిర్యాల టౌన్, మే 27,సూర్య మేజర్ న్యూస్:**

సికింద్రాబాద్- నాగ్ పూర్ మధ్య నడిచే వందే భారత్ రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇవ్వాలని కోరుతూ మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి, బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని కలిసి వినతి పత్రం అందజేశారు.మంచిర్యాల రైల్వే స్టేషన్ ఎన్ ఎస్ జీ 3 కేటగిరీలో ఉంది, ఏడాదికి 23 కోట్ల రూపాయల పైగా ఆదాయం,13 లక్షలకు పైగా ప్రయాణికులు వెళ్తున్నప్పటికీ ఇక్కడ వందే భారత్ రైలు మాత్రం నిలువడం లేదని అన్నారు.మంచిర్యాల జిల్లా నుండి అనేక మంది వ్యాపారస్తులు, ప్రజలు నిత్యం నాగ్ పూర్, సికింద్రాబాద్ వెళ్తూ ఉంటారని అన్నారు. మంచిర్యాలలో రైలు నిలుపుదల చేస్తే రైల్వేకు ఆదాయంతో పాటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అంజిరెడ్డి తెలిపారు.మంచిర్యాల రైల్వే స్టేషన్ కంటే రామగుండం రైల్వే స్టేషన్ఎన్ ఎస్ జీ 4 కేటగిరీ లో ఉండి ఆదాయం,ప్రయాణికులు తక్కువ ఉన్న అక్కడ వందే భారత్ రైలు నిలుపుతున్నారని అన్నారు. రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్లనే మంచిర్యాల లో వందే భారత్ రైలుకు హాల్టింగ్ లభించడం లేదని రఘునాథ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ ,బెల్లంకొండ మురళి పాల్గొన్నారు.



## మహిళలు రమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

### - బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షులు అశోక్ ముహూర్కర్

**వాంకిడి మే 27,సూర్య మేజర్ న్యూస్**

బిఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయిని మహిలలు ఆదర్శంగా తీసుకోవాలని బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహారలో రమాబాయి 89వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ చదువు కోసం తాను చేసిన త్యాగాలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునిల్, సమతా సైనిక్ దళ్ జిల్లా ఇంచార్జీ దుర్గం సందిప్. నాయకులు ఉప్రె విజయ్, దుర్గం ప్రశాంత్, రోషన్, శ్యాంరావు, లహుజీ, రాజేంద్రప్రసాద్, రమేష్, శివాజీ, పాండుజీ, జైపాల్, కమలబాయి, నాగ్సేన్.. తదితరులు పాల్గొన్నారు.



## అటవీ అధికారులు మా భూముల జోలికి రావొద్దు

### - నవాబుపేట గ్రామ రైతులు

**కడెం,మే 27, సూర్య మేజర్ న్యూస్:**

కడెం మండలం నవాబుపేట్ గ్రామ శివారులలో నాన్ ట్రైబల్ సాగు చేస్తున్న సర్వే నెం.110 లో భూములకు సరైన పట్టాలు లేవని అట్టి భూములను ఎఫ్ఆర్ఓ గీతారాణి, డిఆర్ఓ సిద్దార్థ ఆధ్వర్యంలో అటవీ అధికారులు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయగ, గ్రామ రైతులు



అడ్డుకొని ఫెన్సింగ్ కొరకు త్రవ్విన గుంతలను పూడ్చి వేశారు. గత 40 ఏళ్లుగా తాము ఇవే భూములను సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న క్రమంలో భూములకు పట్టాలు లేవని దౌర్జన్యంగ లాక్కునే ప్రయత్నం చేస్తే ఊరుకునేదే లేదనీ మా భూములకు పట్టాలున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అధికారులకు గ్రామస్తులకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. మా భూముల జోలికి వస్తె పరిణామాలు వేరేలా ఉంటాయన్నారు గ్రామ రైతులు.

## రైస్ మిల్లర్లు నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,27మే,సూర్య మేజర్ న్యూస్ :**



రైస్ మిల్లర్లు ఖరీఫ్ 2024-25 సంబంధించి సి.ఎం.ఆర్. డెలివరీ నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్తో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సి.ఎం.ఆర్. డెలివరీ, 2022-23 రబీ ధాన్యం వేలం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ సంబంధించిన సి.ఎం.ఆర్. (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్ ఎ.సి.కె. లక్ష్యాలను సైతం పూర్తి చేసి రబీకి సంబంధించి ధాన్యం ప్రక్రియను ప్రారంభించాలని తెలిపారు. సకాలంలో డెలివరీ పూర్తి చేయని పక్షంలో ధాన్యం దెబ్బతినే అవకాశం ఉంటుందని తెలిపారు. మిల్లుల వారిగా పెండింగ్లో ఉన్న లక్ష్యాల వివరాలను తెలిసుకొని అధికారులు, రైస్మిల్లర్లు సమన్వయంతో పని చేసి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2022-23 రబీకి సంబంధించి ధాన్యం వేలంలో వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని, లేని పక్షంలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, ఆర్.ఐ. మురళీకృష్ణ, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.


## కొండా లక్ష్మణ్ బాపూజీ నీ జాతిపితగా రాష్ట ప్రభుత్వం ప్రకటించాలి

### - జాతీయ ఉద్యమంలో ప్రథమంగా అరెస్ట్ అయిన వ్యక్తి

### -ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి రాజనామా చేసిన కేబినెట్ మంత్రి

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్యా మేజర్ న్యూస్**

స్వాతంత్ర ఉద్యమ నాయకులు జాతీయ ఉద్యమంలో ప్రథమంగా అరెస్ట్ అయిన వ్యక్తి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి రాజీనామా చేసిన కేబినెట్ మంత్రి నిజాంపై పోరాటం చేసిన పోరాటయోధుడు తెలంగాణ ఉద్యమానికి ఆద్యులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నిజాయితీగా, నిబద్ధతతో తెలంగాణ ఉద్యమానికై తన చివరి శ్వాస వరకు పోరాటం చేసిన నికార్సైన ఉద్యమ నాయకుడు. ఆయన ఆశయాలైన సామాజిక తెలంగాణ బడుగు బలహీన దళిత వర్గాల అభివృద్ధి, బహుజనులకు అధికారము దక్కినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని బలంగా విశ్వసించిన మార్గ దర్శకుడు అంతటి ఉన్నత లక్షణాలు కలిగిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా గౌరవించు కోవాలంటూ జూన్ 2న అవతరణ దినోత్సవం రోజున రాష్ట్రవ్యాప్తంగా జరుపుకోవాలని ఆసిఫాబాద్ పద్మశాలి సంఘం భవనంలో జూన్ 2న నిర్వహించే కార్యక్రమ ప్రచార గోడపత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ వ్యవస్థాపక చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్, ఆసిఫాబాద్ అధ్యక్షులు ఇరుకుల ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు అనుమండ్ల శ్రీకాంత్ సంఘం సభ్యులు, మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.






## గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

**బెల్లంపల్లి, మే 27, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గతంలో విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా ఉన్న పూర్వ విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థ వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించిందని కాసిపేట గురుకుల బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఉటూరి సంతోష్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 2017 నుంచి ఇప్పటివరకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువు అభ్యసించలేని స్థితిలో ఉండి నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థ ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ,30 రోజులపాటు ప్రతిరోజు మూడు గంటల శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు కళాశాలలో ఈనెల 30 తేదీలోగా దరఖాస్తు పూర్తి చేయగలరని మరిన్ని వివరాలకు కళాశాల పనివేళల్లో సంప్రదించగలరని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలన్నారు.



## సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించిన బెల్లంపల్లి విద్యార్థులు

**బెల్లంపల్లి, మే 27, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం స్థానిక తిలక్ స్టేడియంలో పలువురు వక్తలు అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కన్వీనర్ నాతరి స్వామి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకొని అభివృద్ధి చెందాలని కోరారు. క్రీడల వల్ల క్రీడాకారుల్లో స్నేహ భావం పెంపొందుతుందని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులను, కోచ్ సంతోష్ యాదవ్ ను ఆయన అభినందించారు. పతకాలు సాధించిన ఎం.హన్సిత్, త్రీ నైన్, జి.లాహిత వర్మ, ఐ.చాణక్య, కె.ఈషాన్ వర్మ, ఎ.చిన్మయి చైత్రిక, ఎ.అక్షయ, ఎం.పార్ధు, బి. కార్తికేయ, వి.సుహాన్, ఎండి.సానియా, ఎం డి.గౌసుద్దీన్, టి.మనో రిత్విక్, డి.దీక్షిత్, బి. లక్ష్మి సహస్ర, మొత్తం 24 మంది మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నగేష్ గోవర్ధన్, రాజన్న, సంతోష్, గణేష్ ఏకదంత మిత్రమండలి సభ్యులు శ్రీనివాస్, క్రీడాకారుల తల్లిదండ్రులు సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీ ఐ గా రమణ మూర్తి

**లక్షెట్టిపేట, మే 27, సూర్య మేజర్ న్యూస్:**
లక్షెట్టిపేట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సీఐ)గా రమణ మూర్తి బదిలీపై రానున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐ గా బాధ్యతలు నిర్వర్తించిన అల్లం నరేందర్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్



హైదరాబాద్‌కు, హైదరాబాద్ లోని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయం నుంచి రమణ మూర్తిని లక్షెట్టిపేటకు బదిలీ చేసినట్లు ఐజీ చంద్రశేఖర్ రెడ్డి (మల్టీ జోన్ -1) సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ నేపథ్యంలో ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన సీఐ నరేందర్‌కు పోలీస్ సిబ్బంది మంగళవారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. సీఐ నరేందర్ సేవలు మరువలేనివని కొనియాడారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**మామడ, మే 27, సూర్య మేజర్ న్యూస్:**
యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని శిక్షకుడు యోగేందర్ అన్నారు. పొన్కల్లో యోగా అంతర్జాతీయ దశాబ్ది ఉత్సవాలను మంగళవారం నిర్వహించారు. గ్రామస్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఫార్మాసిస్ట్ నర్సారెడ్డి, ఏఎన్ఎం భారతి, నర్సవ్వ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# నిజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నం కొమరం భీమ్

**లోకేశ్వరం,మే 27,సూర్య మేజర్ న్యూస్**
లోకేశ్వరం మండల కేంద్రంలోనీ కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దానసరి అనసూయ సీతక్క,స్థానిక శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా పోరాటం చేసిన



గొప్ప యోధుడు కొమరం భీమ్ అన్నారు. అడవిని జీవనోపాధిగా చేసుకొన్న కొమరం భీమ్ నిజాంలను ఎదిరించాడని తెలిపారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేశాడన్నారు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించాడని జల్ జంగల్ జమీన్(భూమి,అడవి,నీరు మాదే)అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడని కొనియాడారు. కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక అని అన్నారు. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారన్నారు. ఆదివాసీల క్షేమం కోసం చివరి వరకు పోరాడని గొప్ప యోధుడని ప్రశంసించారు.

## ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు -వాడేకర్ లక్ష్మణ్



**నిర్మల్, మే 27, సూర్య మేజర్ న్యూస్:**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీచర్ కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, ఆనందిత ఇన్‌స్పైర్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ వాడేకార్ లక్ష్మణ్ పాల్గొని ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రత్యేక ప్రేరణాత్మక ప్రసంగాన్ని చేశారు. లక్ష్మణ్ మాట్లాడుతూ, "నేటి గ్రామీణ యువత ఆకాశాన్ని తాకగల సామర్థ్యం కలిగి ఉన్నారు. కానీ వారి మార్గాన్ని చూపే వారే లేకపోతే ఆ ప్రతిభ దారితప్పే ప్రమాదం ఉంది. ఇక్కడే ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకంగా మారుతుంది. ఉపాధ్యాయుడు మారితే విద్యార్థి మారుతాడు, విద్యార్థి మారితే కుటుంబం మారుతుంది, కుటుంబం మారితే సమాజం మారుతుంది" అని స్పష్టం చేశారు. ఆయన తన ప్రసంగంలో అనేక నిజ జీవిత సంఘటనలను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే అంశాలను ప్రస్తావించి, ఉపాధ్యాయుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపారు. కార్యకలాపాల ద్వారా, టీమ్ బిల్డింగ్ యాక్టివిటీలతో ఉపాధ్యాయుల ఉత్సాహాన్ని మరింతగా పెంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు మాట్లాడుతూ, "ఉపాధ్యాయుడు ఒక వ్యక్తిని మాత్రమే కాదు ఓ సమాజాన్ని మలిచే శిల్పి. మేము ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ, మార్గదర్శనం అందించేందుకు సదా సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌పి లు గంగుల చిన్నన్న, సాయన్న, గంగాధర్, పోతన్న, సుబష్, ధర్మాజీ చాందినే, రమేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన కాపు సంఘానికి ఘనంగా సన్మానం

**కాగజ్నగర్, మే 27, సూర్య మేజర్ న్యూస్:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మండల కమిటీ అధ్యక్షులు, తాలూకా మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గౌరవాధ్యక్షులుగా గజ్జి రామయ్య, పెద్దపల్లి కిషన్ రావు, తాటి



రామచందర్ పుప్పాల సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గంలోని 6 మండలాలు ఒక మున్సిపాలిటీకి చెందిన కమిటీలు పాల్గొన్నాయి. వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు తదితర నూతన బాధ్యతలకుగానూ సన్మానించబడ్డారు బెజ్జూరు మండలం: అధ్యక్షులు గురజాల వెంకన్న, కౌటాల మండలం:అధ్యక్షులు పెద్దపల్లి రాజన్న, ప్రధాన కార్యదర్శి సకినాల సురేష్, కోశాధికారి సకినాల మహేష్, రత్నం శంకర్. చిన్న తిమ్మాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఇందూరి భూమయ్య,చింతలమానపల్లి మండలం: అధ్యక్షులు బాల్ ధారపు రాజన్న,సిర్పూర్ మండలం: అధ్యక్షులు బొడ్డు రాజన్న, కమిటీ సభ్యులు,మచ్చ సుధాకర్, పాతట్ల హనుమంతు, పిరిసింగుల సుభాష్,కాగజ్నగర్ టౌన్ అధ్యక్షులు సిద్ధం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి అంజన్న,పెంచికలపేట మండలం: అధ్యక్షులు బూరుగు తిరుపతి,కాగజ్నగర్ చింతగూడెం గ్రామం కమిటీ అధ్యక్షులు సత్యం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుకిరణ్,నూతనంగా ఎన్నుకోబడ్డ తాలూకా కమిటీకి తాలూకా అధ్యక్షులు సుంకరి తిరుపతి, ప్రధాన కార్యదర్శి గోలేం వెంకటేశం, కోశాధికారి కస్తూరి అఖిలేష్, యువక మండల అధ్యక్షులు ఉప్పు సంపత్,సంయుక్త ప్రధాన తన్నీరు పోచం, ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మున్నూరు కాపు సంఘాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తామని, ప్రతి ఒక్క సభ్యుని సమస్యలకు సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు. ఇకపై కులసర్టిఫికెట్లు పొందడానికి అధ్యక్షుల ఇంటికి వెళ్లాల్సిన అవసరం లేకుండా సంఘ భవనం లోనే సర్టిఫికెట్లు జారీ చేయగలగడాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగనున్నట్లు తెలిపారు. తాలూకాలోని గౌరవాధ్యక్షులు మరోసారి మా సంఘం హైదరాబాదులోని మహాసభకు అనుబంధ సంస్థగా పనిచేస్తుంది. మా సంఘంలో ఎలక్షన్స్ అంటూ ఉండవు. ఎప్పుడు ఏకగ్రీవంగానే ఎన్నుకుంటున్నాము. అని మండల అధ్యక్షులు సమ్మతితోనే ఈసారి కూడా ఏకగీవంగానే ఎన్నుకోవడం జరిగిందని, స్పష్టం చేశారు. ఇంకొక వర్గం వారు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మొదలుపెట్టినట్టు పలుమార్లు పత్రిక ప్రకటన కూడా చేశారు, ఈ సభ్యత నమోదు బుక్కులపై మా సంఘ



రిజిస్ట్రేషన్ నెంబర్ లేదు ఈ సభ్యత నమోదుకు మా సంఘానికి ఎటువంటి సంబంధం లేదు. మా సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 203/70, మహాసభఅనుబంధ సంస్థగా కొనసాగుతుందని గౌరవ అధ్యక్షులు తెలిపారు. తాలూకాలోని అన్ని మండలాల అధ్యక్షులు కమిటీలు కలిసి సిర్పూర్ తాలూకా కమిటీని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సంఘ ఐక్యత పరస్పర సహకారంతో ముందుకు సాగాలనే సంకల్పంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమం కాగజ్నగర్ పట్టణంలోని బట్టుపెల్లి చౌరస్తాలో గల మున్నూరుకాపుసంఘంభవనంలో నిర్వహించ బడింది. సిర్పూర్‌తాలూకా గౌరవాధ్యక్షులు రామయ్య,సత్యనారాయణ, తాటి రామచందర్, పెద్ద పెల్లి కిషన్ రావు పాల్గొన్నారు.

# సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనప్పకు

## తాజా ఎమ్మెల్యే హరీష్ బాబుసవాల్

**కాగజ్ నగర్ ,మే 27 , సూర్య మేజర్ న్యూస్:**
ప్రాణహిత ప్రాజెక్టుపై రేపు ఉదయం 11గంటలకు నేను తుమ్మిడిహెట్టికి వస్తా బహిరంగ చర్చకు సిద్ధమా? మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు సవాలు విసిరిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఈరోజు మంగళవారం పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే కోనేరు




కోనప్ప తనపై అవాకులు ,చివాకులు పేలారని, అందుకే సంవత్సరన్నర తర్వాత ఆయన పేరు ప్రస్తావిస్తూ పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప 75 సంవత్సరాలు మలిసంధ్య వయసులో, అసహనానికి గురవుతూ గగ్గోలు పెడుతున్నారని తెలిపారు. అధికారానికి దూరమై, శరీరం సహకరించక, అక్రమ సంపాదనలేక ఆయన అసహనానికి గురవుతున్నారని అన్నారు. పత్తి రైతుల నుంచి సిర్పూర్ లో 10 సంవత్సరాలు అక్రమ వసూళ్లకు పాల్పడింది మీరు కాదా? అని గుర్తు చేశారు. వరి కొనుగోళ్లలో ఒక్క కిలో కూడా కటింగ్ లేకుండా గత రెండు సంవత్సరాలుగా కొనుగోలు జరుపుతావుంటే లేనిపోని ఆరోపణలు చేస్తూ 10 సంవత్సరాలు 10 నుండి 20 కిలోలు కటింగ్ చేయించి అక్రమ సంపాదన అర్జించిన సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తన గురించి మాట్లాడితే విడ్డూరంగా ఉందని తెలియజేశారు. సిర్పూర్ పేపర్ మిల్లును పాడి గేదె లాగా పిండుకొని, కార్మికులను నట్టేట ముంచారని, ఏనాడైనా గుర్తింపు కార్మికుల సంఘం ఎన్నికల గురించి ఆలోచించారా? అని ప్రశ్నించారు. తాను అసెంబ్లీలో ప్రస్తావించి, మంత్రులను, అధికారులను కలిసి ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ నియామకం చేయించడం జరిగిందని, త్వరలో ఎన్నికలు నిర్వహించి పేపర్ మిల్లు కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. పోడు భూముల రైతుల గురించి కోనేరు కోనప్ప మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టేనని తెలియజేశారు. కొండపల్లిలో 2000 ఎకరాలు, డబ్బాలో 2000 ఎకరాలు చొప్పున మొత్తం నియోజకవర్గంలో పదివేల ఎకరాల పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు గత పది సంవత్సరాల్లో మొక్కలు నాటారని దీనికి బాధ్యత ఆనాడు అధికారంలో ఉన్న కోనేరు కోనప్పది కాదా? అని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఫారెస్ట్ అధికారులను కట్టడి చేసి ఎక్కడికక్కడ రైతులకు




అండగా నిలుస్తూ, పోడు భూములకు రక్షణ కవచంగా నిలుస్తున్నానని తెలియజేశారు. ఇది సహించక లేనిపోని ఆరోపణలు చేస్తే పోడు రైతులే తిరగబడుతారని తెలియజేశారు. అసెంబ్లీలో 15 సంవత్సరాలు కోనేరు కోనప్పకు మాట్లాడే అవకాశం సిర్పూర్ నియోజకవర్గం ప్రజలు ఇచ్చినా, ఏనాడు స్థానిక సమస్యలు కానీ, రాష్ట్ర సమస్యలు కానీ ప్రస్తావించిన పాపాన పోలేదని అన్నారు. అదే తాను సంవత్సరన్నర కాలం లో ప్రతి సమావేశంలో రెండు నుంచి మూడు గంటలు వివిధ అంశాలపై మాట్లాడానని, అలా సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు తాను అసెంబ్లీలో గొంతుకనై పని చేశానని చెప్పారు. తుమ్మిడిహెట్టి విషయంలో కోనేరు కోనప్ప మాటలు ప్రతివ్రత పరమాన్నం వండితే తెల్లారే వరకు చల్లారలేదన్న చందంగా తయారైందని దుయ్యబట్టారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును తుంగలో కలిపి కాళేశ్వరం కడతా ఉంటే పది సంవత్సరాలు అసెంబ్లీలో కానీ, బయట కానీ మాట్లాడని కోనేరు కోనప్ప ఇవ్వాళ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు గురించి మాట్లాడటం అన్యాయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తుమ్మిడిహెట్టి వద్దనే ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం చేసి తీరుతామని తెలిపారు. అసలు కోనేరు కోనప్ప ఏ పార్టీలో ఉన్నాడో, ఏ పార్టీలోకి వెళ్ళాలో తేల్చుకోలేని సందిగ్ధావస్థలో ఉన్నాడని, కాంగ్రెస్ కి రాజీనామా అవసరం లేదని, కాంగ్రెస్ కు దూరంగా ఉంటానని, కేసీఆర్ దేవుడని అంటున్నారని, అన్ని పార్టీలు తిరిగి కల్వకుంట్ల కవిత పెట్టే కొత్త పార్టీలో చేరుతానని తన కార్యకర్తలతో చెప్పుకోవడం విచిత్రంగా ఉన్నదని తెలియజేశారు. అవసాన దశకు చేరిన ఈ వృద్ధ జంబుకాన్నీ సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు అధికారానికి దూరం చేశారని, ఇంకా అవాకులు చవాకులు పేలడం మానుకోవాలని హితవు పలికారు. తాను చిత్త శుద్ధితో నియోజకవర్గ అభివృద్ధి కోసం లాభాపేక్ష లేకుండా కృషి చేస్తున్నానని, రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపినా, నిధులు కేటాయించకపోయినా కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. వీటికి సహించలేక అసహనానికి గురవుతూ కోనేరు కోనప్ప మాట్లాడితే కడుపు చించుకుంటే కాలు మీద పడ్డట్టు అవుతుందని, మాట్లాడకపోతే మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, మాజీ జడ్పీటీసీ నీరటి సత్యనారాయణ, మాజీ ఎంపిపి మనోహర్ గౌడ్, పిర్సింగుల తిరుపతి, కుమార స్వామి, కొండ తిరుపతి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

### ఆగ్రహించిన రైతన్నలు రోడ్డుపై

## తడిసిన ధాన్యాన్ని పోసి నిరసన

**సారంగాపూర్,ఏప్రిల్ 28, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ధని గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సంబంధిత అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జాప్యం చేస్తుండడంతో ఆగ్రహించిన రైతన్నలు రోడ్డు ఎక్కారు.నిర్మల్ స్వర్ణ రహదారిపై తడిసిన ధాన్యాన్ని పోసి నిరసన వ్యక్తం



చేశారు.రోడ్డుపైన బైఠాయించి రాస్తారోకో చేయడంతో వాహనాలు నిలిచిపోయాయి.తడిసిన ధాన్యాన్ని కోతలు లేకుండా కొనుగోలు చేయాలని,కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ధాన్యాన్ని కొనుగోలు చేసి సమీప రైస్ మిల్లులకు పంపకుండా పెద్దపల్లికి పంపుతున్నారని అక్కడి రైస్ మిల్లుల యజమానులు ఇష్టారితిన కోతలకు పాల్పడుతున్నారని, తమ గ్రామంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని సమీప రైస్ మిల్లులకు పంపి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని రైతన్నలు డిమాండ్ చేశారు.లారీలను పంపేందుకు ఆలస్యం చేస్తుండడంతో ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతుందని,సంబంధిత అధికారులు లారీల కొరత లేకుండా చూసి దాన్యం కొనుగోలు వేగవంతంగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

## పంట సాగుపై 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**మందమర్రి, మే 27, సూర్య మేజర్ న్యూస్**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో భాగంగా రైతులకు పంట




సాగుపై అవగాహన కల్పించారు. మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా కోట శివకృష్ణ లు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వారి అభ్యున్నతికి, వ్యవసాయంలో మరిన్ని నూతన రైతులకు తక్కువ యూరియా వాడటం, సాగు ఖర్చును తగ్గించడం, అవసరం మేరకు రసాయనాల వినియోగం, నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడటం, నష్టపరిహారాన్ని పొందెందుకు రశీదులను భద్రపరచడం, సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు అందించడం, పంట మార్పిడి పాటించడం, సుస్థిర ఆదాయాన్ని పొందటం, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడటం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పచ్చి రొట్ట ఎరువులైనటువంటి జనుము, జీలుగా, పెసర ను వేసుకొని రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని, మోతాదుకు మించి ఎరువులను వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటున్న దని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ.డి.ఏ) బి ప్రసాద్ మాట్లాడుతూ రైతులు వరి, ప్రత్తి పంటలను మాత్రమే కాకుండా ఇతర పంటలు కూడా సాగు చేయాలని, రశీదులు భద్రపరిచి నష్టం వొచ్చినపుడు అధికారులను రసీదుతో సంప్రదించాలని, తక్కువ మోతాదులో రసాయన ఎరువులు ఉపయోగించాలని సూచించారు. మాట్రిక్ కంపెనీ సీఈఓ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఆయిల్ పామ్, ప్రత్తి సాగు, మామిడి పంటల సాగు విధానాలు, మార్కెట్ గురించి రైతులతో క్లుప్తంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డా ప్రియ సుగంధి, పంట ఉత్పాదక శాస్త్రవేత్త డా తిరుపతి, మందమర్రి మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఉద్యాన శాఖ అధికారి కల్యాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజు, మాట్రిక్స్ కంపెనీ సి.ఈ.ఓ ఉదయ్ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఆటో ఆకలి కేకల మహాసభను అడ్డుకోలేరు

### - ఆటో యూనియన్ అధ్యక్షులు మొయ్య రాంబాబు



**మందమర్రి, మే 27, సూర్య మేజర్ న్యూస్**

అక్రమ అరెస్టులతో ఆటో ఆకలి కేకల మహాసభను అడ్డుకోలేరని, ఆటో ఆకలి కేకల మహాసభను విజయవంతం చేస్తామని మందమర్రి పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షులు మొయ్య రాంబాబు స్పష్టం చేశారు. మంగళవారం పట్టణ ఆటో యూనియన్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్ లో బంధించారు. ఈ సందర్భంగా మొయ్య రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేయిస్తున్నటువంటి పట్టణంలోని ఆటో కార్మికులను అరెస్టు చేయినంత మాత్రాన భయాభ్రాంతులకు గురి చేయలేరని, ఇలాంటి అరెస్టులతో ఉద్యమం ఇంకా ఉవ్వెత్తున ఎగసిపడుతుందని తెలియజేశారు. అనేక సంవత్సరాల నుంచి ఆటో డ్రైవర్ల సమస్యలు అపరిష్కృతంగా ఉంటున్నాయని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, కొత్తగా ఎన్నికల్లో హామీలను కూడా ప్రవేశపెట్టిందని, ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఇస్తామని, ఆటో మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని, మీటర్ చార్జీలు పెంచుతామని, కొత్త ఆటో పర్మిట్లు జారీ చేస్తామని అనేక హామీలు ఇచ్చి ఉందనీ గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం మూలంగా ఆటోలో మహిళలు ఎక్కడం లేదని, తద్వారా ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఉపాధి కోల్పోయిన సుమారు 60 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, వీరి కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించి చేయూత నందించాలని డిమాండ్ చేశారు.

## నిజాం సర్కార్ గుండెల్లో సింహా స్వప్నం కొమరం భీమ్

### - ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.

**లోకేశ్వరం మే 27, సూర్య మేజర్ న్యూస్.**

లోకేశ్వర మండల కేంద్రంలోనీ కొమరం భీమ్ విగ్రహా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క , మరియు స్థానిక శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా పోరాటం చేసిన గొప్ప యోధుడు కొమరం భీమ్ అన్నారు.అడవిని జీవనోపాధిగా చేసుకొన్న కొమరం భీమ్ నిజాంలను ఎదురించాడని తెలిపారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేసాడన్నారు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించాడని. జల్ జంగల్ జమీన్(భూమి,అడవి,నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడని కొనియాడారు. కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక అని అన్నారు. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసారన్నారు. ఆదివాసీల క్షేమం కోసం చివరి వరకు పోరాడారని గొప్ప యోధుడని ప్రశంసించారు.

## వర్ష కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో డ్రై డే నిర్వహణ.

**వాంకిడి మే 27,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గణేష్పూర్, సోనాపూర్ గ్రామాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా మురికి కాలువలు. నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను గ్రామ పంచాయతీ కార్మికుల సహకారంతో శుభ్రం చేయించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వ్యక్తి గత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తిని పెరిగే అవకాశాలు ఉన్నందున నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వైద్య శిభిరం నిర్వహించి 43 మందికి పరీక్షలు చేశారు. జ్వర లక్షణాలు ఉన్న నలుగురి నుంచి రక్త నమూనాలు సేకరించారు. పలువురికి మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పెందుర్ రవిదాస్, పంచాయతీ కార్యదర్శి విద్యశ్రీ. హెల్త్ అసిస్టెంట్ భగవాన్ దాస్, సునంద. ఆశలు పాల్గొన్నారు.



## కార్మికుల వెతలను తవ్విన కలం కార్మికుడు మునీర్ కు అశ్రు నివాళి

**మందమర్రి, మే 27, సూర్య మేజర్ న్యూస్**

జర్నలిజన్ని భూమార్గం పట్టించి, భూగర్భ కార్మికుల వెతలను తవ్విపోసిన కలం కార్మికుడు అనారోగ్యంతో శనివారం మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు మునీర్ కు పట్టణ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. సీనియర్ జర్నలిస్టు మునీర్ కు నివాళి చేపట్టాలని మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్ పిలుపునిచ్చిన నేపథ్యంలో




పట్టణంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, అఖిలపక్ష నాయకులు, కుల సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు, కుల మతాలకు అతీతంగా పాల్గొని పట్టణంలోని మార్కెట్ ప్రధాన కూడలిలో కొవ్వత్తులతో ర్యాలీ చేపట్టి ఘనంగా నివాళు లు అర్పించారు. అందరి ఆత్మీయుడు, మార్గదర్శి మునీర్ చిత్ర పటానికి పులమాల వేసి మౌనం పాటించారు. అనంతరం మార్కెట్ లోని ప్రధాన విధుల గుండా పయనించి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వత్తులతో ర్యాలీగా చేపట్టి అకాల మరణం పొందిన ఆత్మీయుడికి ఘనంగా నివాళు లర్పించారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**కాసిపేట, మే 27, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని కొండాపూర్ యాప ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు బోల్లు రమణా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చి ,గెలిచి ఇన్ని నెలలు అయినా రోడ్డు నిర్మాణం చేపట్టట్లేదని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నట్లు తెలిపారు. వర్షం పడితే వాహనాలు రాకపోకలకు కాదు కదా నడవడానికి కూడా భయపడే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఉన్నదే ప్రజల కోసమని, అధికారంలో ఉన్నా,లేకున్నను ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా వేస్థామని, రోడ్డు సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కారం చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి పల్లె చంద్రయ్య, మార్కెట్ కమిటీ మాజీ మెంబర్ ఏనుగు మంజుల రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, సుధాకర్ రెడ్డి, వాసు దేవ్, జాడి రాంచందర్, కరీం,తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

